

పరాయి భావాలు
పరాయి చూపులు
పరాయి బాస
పరాయి చెవులు
పరాయి నడక
పరాయి చేతలు
అన్నీ పరాయివే
అట్ల కాకుడదనే నా తిక్క
- కాళోజీ


# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA

గురువారం THURSDAY 30.5.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 356 ‖ వెల (Price) రూ.6.50

సప్తమి

గురువారం, సూర్యోదయం: 5-41, సూర్యాస్తమయం: 6-46. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత రుతువు వైశాఖ మాసం కృష్ణ పక్షం తిథి: సప్తమి పగలు 11-44 వరకు, తదుపరి అష్టమి. నక్షత్రం: ధనిష్ఠ ఉదయం 7-31 వరకు, తదుపరి శతభిషం. వర్జ్యం: పగలు 2-20 నుంచి పగలు 3-51 వరకు. రాహుకాలం: పగలు 1-51 నుంచి పగలు 3-29 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 10-03 నుంచి ఉదయం 10-55 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 3-16 నుంచి సాయంత్రం 4-08 వరకు. అమృతకాలం: రాత్రి 11-25 నుంచి రాత్రి 12-55 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD


www.ntnews.com /ntdailyonline


# చరిత్రను చెరిపివేసే కుట్ర

## చరిత్ర ప్రస్తావన లేకుండా రాష్ట్ర చిహ్నానికి తుదిరూపు

## కాకతీయ తోరణం, చార్మినార్ లేకుండానే డిజైన్లు

## వాటి స్థానంలో బుద్ధుడు, తంగేడు, పూర్ణకుంభం



ఖిలా వరంగల్ కళాతోరణం వద్ద నిరసన తెలుపుతున్న వినోద్‌కుమార్, ఎమ్మెల్సీ బస్వ రాజు సారయ్య, బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు వినయ్‌భాస్కర్, మాజీ ఎమ్మెల్యే నరేందర్, ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేశ్‌రెడ్డి తదితరులు

- రంగురంగుల డిజైన్లు సిద్ధం చేసిన కళాకారులు
- మరిన్ని మార్పులు సూచించిన సీఎం, డిప్యూటీ సీఎం
- సమ్మక్క సారక్క, నాగోబా స్ఫూర్తి ప్రచారం ఉత్తిదే
- 'జయ జయహే' నుంచి రెండు చరణాల తొలగింపు!
- కాకతీయులు, గోల్కొండ వైభవానికి సర్కారు మంగళం
- విమర్శలపై ఎదురుదాడి చేయండి: సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, మే 29 (నమస్తే తెలంగాణ): తెలంగాణ చరిత్రకు దర్పణంగా ఇన్నాళ్లూ ఠీవిగా నిలబడిన రాష్ట్ర చిహ్నం.. ఇకపై రంగులు, హంగులమయం కానున్నదా? వందల ఏండ్ల ఘనకీర్తి ప్రతీకలను కాలగర్భంలో కలుపుతూ.. పైపై మెరుగులతో డిజైన్లు సిద్ధమయ్యాయా? పోరాట స్ఫూర్తికి ప్రతిబింబంగా మార్చుతామంటూ చేసిన ప్రకటనలు ఉత్తిమాటలుగా మారాయా? 'జయ జయహే తెలంగాణ' గీతంలోనూ కాకతీయులు, గోల్కొండ సామ్రాజ్య దీప్తి ఆనవాళ్లు చెరిగిపోనున్నాయా? ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు చూస్తే ఔననే సమాధానం వస్తున్నది. రాష్ట్ర చిహ్నం, 'జయ జయహే తెలంగాణ' గేయంలో మార్పులు, చేర్పులు తుది దశకు చేరాయి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బుధవారం తన నివాసంలో రాష్ట్ర చిహ్నం, రాష్ట్ర గీతంపై సమీక్ష నిర్వహించారు. సమావేశంలో › 3వ పేజీలో

### • తెలంగాణ ఆత్మపై దెబ్బ కొట్టడమే

తెలంగాణ అస్తిత్వాలైన కాకతీయుల తోరణం, చార్మినార్ గుర్తులను తొలగిస్తే ఊరుకునేది లేదు. రాష్ట్ర చిహ్నంలో మార్పు పాలనలో తప్పులకు నిదర్శనం. వ్యవసాయం, నీళ్లకు కళాతోరణం, వైద్యం, సంక్షేమానికి చార్మినార్ చిహ్నం.

-బోయినపల్లి వినోద్‌కుమార్, మాజీ ఎంపీ

### • క్రూరమైన ఆలోచన

తెలంగాణ రాజముద్రను మార్చడం దుర్మార్గం. క్రూరమైన ఆలోచనలతో తెలంగాణ ఆత్మపై దెబ్బకొట్టడమే. కేసీఆర్ పెట్టిండు కాబట్టి తీసేస్తామనడం దుర్మార్గం.

- పల్లా రాజేశ్వర్‌రెడ్డి, జనగామ ఎమ్మెల్యే

### • చెరువుల్నీ తీసేస్తరా?

కాకతీయ కళాతోరణాన్ని రాష్ట్ర అధికారిక చిహ్నం నుంచి ప్రభుత్వం తీసేసింది. మరి కాకతీయులు నిర్మించిన గొలుసుకట్టు చెరువులను కూడా లేకుండా చేస్తారా?

- కర్నె ప్రభాకర్ మాజీ ఎమ్మెల్సీ

### • కళాతోరణం తీసేయడం సరికాదు

ప్రజా సంక్షేమమే పరమావధిగా పాలన సాగించిన కాకతీయలకు గుర్తింపు కళాతోరణం. కాకతీయుల పాలనావైభవాన్ని చాటిచెప్పే చిహ్నం. రాజముద్ర నుంచి కాకతీయుల కళాతోరణం తీసివేయాలనే ప్రభుత్వ నిర్ణయం సరికాదు. ప్రభుత్వ నిర్ణయాలు ఎప్పుడూ ప్రజల ఆమోదయోగ్యంగానే ఉండాలి.

- అంపశయ్య నవీన్, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత



# తెలంగాణ తల్లి సోనియా

ఏండ్ల కొట్లాటకు పరిష్కారం చూపిన తల్లిగా సోనియాగాంధీని యావత్తు భారతదేశం గుర్తించింది. మేమంతా సోనియాగాంధీని తెలంగాణ తల్లిగా చూస్తున్నం.

- అద్దంకి దయాకర్, పీసీసీ అధికార ప్రతినిధి

### • ఉత్సవాలు జరిపే అర్హత సీఎంకు లేదు

ఉద్యమంలో పాల్గొనని సీఎంకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాలు జరిపే నైతిక అర్హత లేదు. ఆయనకు ఉద్యమకారుల త్యాగాలు, రాష్ట్రావిర్భావ విలువలు తెలియవు.

-పాశం యాదగిరి, సీనియర్ జర్నలిస్టు

### • చారిత్రక తప్పిదం చేయొద్దు

కీరవాణిపై మాకు ఎలాంటి భేషజాలు లేవు. ఆయన గొప్ప సంగీత దర్శకుడు. అందెశ్రీ గొప్ప కవి. కానీ మా విన్నపం అది కాదు. ఇక్కడి పాటను ఇక్కడి వాళ్లే పాడాలి అనేది మన ఆత్మగౌరవం.

- ప్రేమ్‌రాజ్, సినీ దర్శకుడు



## కాంగ్రెస్‌తో దోస్తీ శాశ్వతం కాదు

- బీజేపీని ఓడించడానికే వాళ్లతో జట్టుకట్టాం
- కమలం ఉనికి లేనిచోట కాంగ్రెస్‌తోనే మా పోటీ
- మూడోసారి మోదీ వస్తే, దేశంలో పుతిన్ రాజ్యమే

కేజ్రీవాల్ వ్యాఖ్యలు › 7

## ఎండలకు తల్ల‘ఢిల్లీ’ › 7

- 52.3 డిగ్రీల రికార్డు పగటి ఉష్ణోగ్రత నమోదు
- దేశ చరిత్రలోఇదే అత్యధికం
- రీడింగ్‌పై దర్యాప్తు: ఐఎండీ

## 24 గంటల్లో కేరళకు నైరుతి

వాతావరణశాఖ వెల్లడి › 5

## ఓఎంఆర్ విధానంలోనే గ్రూప్-1 ప్రిలిమినరీ

- జూన్ 9న నిర్వహణ
- నిమిషం లేటైనా నోఎంట్రీ

1 నుంచి హాల్‌టికెట్లు › 8


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN | Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

12 Eggs Retail Rate ₹ 67

| | kg |
|---|---|
| Ex Farm Live Bird | 135 |
| Dressed with Skin | 228 |
| Retail Live Bird | 157 |
| Skin Less | 259 |

Conditions Apply.

Issued in the interest of consumers




విత్తనాల కోసం బుధవారం కూడా ఆదిలాబాద్ రైతులు అరిగోస పడ్డారు.. వివిధ ప్రాంతాల నుంచి పట్టణానికి వచ్చిన రైతులు విత్తన కేంద్రం వద్ద వందల మీటర్ల పొడవునా బారులు తీరారు

# రాష్ట్రంలో విత్తన విపత్తు

## రైతు వేదికల ముందు చెప్పులు.. పీఏసీఎస్ ఎదుట బారులు

- పత్తినుంచి పచ్చిరొట్టదాకా కొరత
- విత్తనాల కోసం రైతుల వెతలు
- టోకెన్ల కోసం తప్పని పరుగులు
- ఒక్కొక్కరికీ రెండు విత్తన ప్యాకెట్లే
- అగచాట్లపై నిలదీస్తున్న రైతులు
- సర్దుకోవాలంటున్న అధికారులు

మొయినాబాద్/తూప్రాన్/ఆదిలాబాద్/రామారెడ్డి/కరీంనగర్, మే29: రాష్ట్రంలో విత్తన విపత్తు నెలకొన్నది. పచ్చిరొట్ట విత్తనాలనే పంపిణీ చేయలేక రాష్ట్ర ప్రభుత్వం చేతులెత్తేసింది. జనుము, జీలుగ, పచ్చి రొట్ట విత్తనాలు ఇవ్వలేని ప్రభుత్వం ఎరువులు, విత్తనాలు సరిపడా ఇస్తుందా ? అని రైతులు ప్రశ్నిస్తున్నారు. వ్యవసాయ శాఖ మే నెల మొదటి, రెండోవారంలోనే పచ్చిరొట్ట విత్తనాలు అందుబాటులో ఉంచాల్సింది. మే నెలాఖరు అయినప్పటికీ పచ్చిరొట్ట విత్తనాల కోసం రైతులు పరుగులు తీయక తప్పడం లేదు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్‌లో బుధవారం ప్రాథమిక వ్యవసాయ కేంద్రం వద్ద జనుము విత్తనాలు అధికారులు అందుబాటులో ఉంచారు. ఈ విత్తనాల పంపిణీకి మొయినాబాద్ రైతువేదికలో, కేతిరెడ్డిపల్లి క్లస్టర్ కనక మామిడి రైతువేదికలో ఏఈవోలు టోకెన్లు ఇచ్చారు. టోకెన్ల కోసం ఉదయం 6గంటలకే రైతులు పరుగులు తీసి చెప్పులను లైన్‌లో పెట్టారు. టోకెన్లు తీసుకుని మళ్లీ పీఏసీఎస్ ఎదుట బారులు తీరారు. మొయినాబాద్ మండలానికి 220 (40 కిలోల బస్తా) బస్తాలు మాత్రమే వచ్చాయి. ఒక పాస్ పుస్తకానికి ఒక బస్తా మాత్రమే ఇచ్చినా › 5వ పేజీలో

## ఎరువులు, విత్తనాల కొరత లేదు

- కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారు
- విత్తనాల డిమాండ్ కారణంగా ప్రస్తుతానికి 2 ప్యాకెట్లే ఇస్తున్నాం
- దుష్ప్రచారాన్ని ఉపేక్షించం: తుమ్మల



రాష్ట్రంలో ఎక్కడా విత్తనాల కొరత లేదు. ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేస్తూ ప్రభుత్వాన్ని బద్నాం చేసే కుట్ర జరుగుతున్నది. › 5 ఎరువులు, విత్తనాల కొరత అంటూ రైతులను గందరగోళానికి గురిచేస్తే చర్యలు తప్పవు.

-వ్యవసాయశాఖమంత్రి తుమ్మల

## 1982 దాకా గాంధీ ఎవరో ప్రపంచానికి తెల్వదు!

- 'గాంధీ' సినిమా వచ్చిన తర్వాతే ఆయన గురించి తెలిసింది
- ఈ విషయం చెప్తునందుకు నన్ను క్షమించండి
- నరేంద్ర మోదీ వ్యాఖ్యలు.. తీవ్రంగా మండిపడ్డ విపక్షాలు



న్యూఢిల్లీ, మే 29: దేశ జాతిపిత, స్వాతంత్ర్య సమరయోధుడు మహాత్మా గాంధీపై ప్రధాని నరేంద్ర మోదీ సంచలన వ్యాఖ్యలు చేశారు. మహాత్మాగాంధీపై 1982లో సినిమా తీసే వరకు ఆయనెవరో ప్రపంచానికి తెలియదని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ నేతృత్వంలోని గత కేంద్ర ప్రభుత్వాలు గాంధీ గురించి తగిన విధంగా ప్రచారం చేయలేదని విమర్శలు చేశారు. గత 75 ఏండ్ల కాలంలో గాంధీకి అత్యున్నత ప్రపంచ ఖ్యాతిని తీసుకురావడం మన బాధ్యత కాదా? అని ఆయన ప్రశ్నించారు. ఏబీపీ న్యూస్ చానెల్‌కు మంగళవారం › 7వ పేజీలో

## రాష్ట్రంలో కొత్తగా 27 రకాల బీర్లు

- టాయిట్ నుంచి 17 రకాల బ్రాండ్లు
- ఐదు కంపెనీలకు సర్కారు అనుమతి
- కొరతను అధిగమించేందుకే: ఎక్సైజ్‌శాఖ




హైదరాబాద్, మే 29 (నమస్తే తెలంగాణ) : తెలంగాణలో కొత్తగా ఐదు బీర్ల సప్లయ్ కంపెనీలు అడుగుపెడుతున్నాయి. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ ఈ ఏడాది ఆయా కంపెనీలకు అనుమతులు ఇచ్చింది. దీంతో ఈ ఐదు కంపెనీలు కలిపి.. సుమారు 27 రకాల బీర్లను తెలంగాణలో ప్రవేశపెట్టనున్నాయి. వీటిలో ఎక్కువగా క్రాఫ్ట్ బీర్లే ఉండటం గమనార్హం. తెలంగాణ బేవరేజ్ కార్పొరేషన్ కొత్తగా అనుమతులు ఇచ్చిన వాటిల్లో లీలాసన్స్ ఆల్కా బేవ్ ప్రై. లి, ఎక్సోటికా లిక్కర్ ప్రై. లి, టాయిట్ బ్రేవరీస్ ప్రై. లి, మౌంట్ ఎవరెస్ట్ లి., సోం డిస్టిలరీస్ అండ్ బేవరేజెస్ ఉన్నాయి. ఎక్సైజ్‌శాఖ అనుమతులు ఇచ్చిన కంపెనీల్లో ఒకటైన 'లీలాసన్స్ ఆల్కా బెవ్' సంగారెడ్డి జిల్లాలోని మల్లేపల్లిలో › 5వ పేజీలో


## 'సోం' చీకటి కథ!

- మధ్యప్రదేశ్ లిక్కర్ కంపెనీ 'సోం డిస్టిలరీస్' పాపాల పుట్ట
- 1980 నుంచే అక్రమాలకు తెరతీసిన మద్యం కంపెనీ
- దిగ్విజయ్ ఎంపీ సీఎంగా ఉన్నప్పుడు పాలసీ డిజైన్?
- సొంత స్పిరిట్ తయారీ పోర్ట్‌ఫోలియాతో కల్తీ మద్యం?!
- ఎంపీలో 24 మందిని పొట్టన బెట్టుకొన్నట్టు వార్తలు › 5
- ఈ చరిత్ర ఉన్న సంస్థకు తెలంగాణ సర్కారు గ్రీన్ సిగ్నల్

## క్యాష్‌లెస్ ట్రీట్‌మెంట్‌పై గంటలో నిర్ణయం

- క్లెయిమ్ సెటిల్మెంట్ 3 గంటల్లోనే పూర్తి చేయాలి
- డిశ్చార్జ్ ఆలస్యమైతే అదనపు చార్జీలు ఇన్సూరర్లపైనే
- ఆరోగ్య బీమా సంస్థలకు ఐఆర్‌డీఏఐ ఆదేశాలు జారీ

ఆరోగ్య బీమా పాలసీల రెగ్యులేటరీ నిబంధనల్లో ఐఆర్‌డీఏఐ కీలక మార్పులు చేసింది. బుధవారం ఓ మాస్టర్




సర్క్యులర్‌ను విడుదల చేసింది. విజ్ఞప్తి వచ్చిన గంటలోగా క్యాష్‌లెస్ ట్రీట్‌మెంట్‌పై బీమా సంస్థలు నిర్ణయం చెప్పాలని పేర్కొన్నది. మృతి కేసుల్లో క్లెయిమ్ సెటిల్మెంట్లను తక్షణమే పూర్తిచేయాలని తెలిపింది. ఇక చికిత్స పూర్తయ్యాక దవాఖాన నుంచి వచ్చిన డిశ్చార్జి విజ్ఞప్తిని, క్లెయిమ్ సెటిల్మెంట్‌ను 3 గంటల్లోగా ఆమోదించాలని సర్క్యులర్‌లో ఐఆర్‌డీఏఐ తేల్చిచెప్పింది. 3 గంటలు దాటితే దవాఖానలు వేసే అదనపు చార్జీలను బీమా సంస్థలే చెల్లించాలని స్పష్టం చేసింది. › 10

# ఏమార్చే ఎత్తుగడ ట్యాపింగ్




తెలంగాణభవన్‌లో బుధవారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

- వైఫల్యాల్ని కప్పిపుచ్చేందుకే సర్కారు లీకులు
- లీకులతో ప్రజల అటెన్షన్‌ను డైవర్ట్ చేసే యత్నం
- ఉద్యమ సమయంలో కేసీఆర్ ఫోన్‌ను ట్యాప్ చేశారు
- లీకులతో వార్తలు రాయించడం కచ్చితంగా నేరమే
- ఇలాగే కొనసాగితే లీగల్‌గా తీవ్రమైన చర్యలు తప్పవు
- ఫోన్‌ట్యాపింగ్‌పై మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి వార్నింగ్

హైదరాబాద్, మే 29 (నమస్తే తెలంగాణ): ప్రజా సమస్యల నుంచి దృష్టి మళ్లించడానికే ఫోన్ ట్యాపింగ్ అంశాన్ని తెరపైకి తెస్తున్నారని బీఆర్ఎస్ నాయకుడు, మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పేకాటలో జోకర్లా ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం తెరమీదకు తెస్తున్నారు తప్ప ఇంతవరకు ప్రభుత్వం గానీ, ముఖ్యమంత్రి గానీ, మంత్రులు గానీ దీనిపై ఒక్క అధికారిక ప్రకటన చేయలేదని గుర్తుచేశారు. కాంగ్రెస్ వైఫల్యాలు తెరమీదకు రాగానే డైలీ సీరియల్లా ఏవేవో లీకులు ఇస్తూ ప్రజల అటెన్షన్‌ను డైవర్ట్ చేస్తున్నారని అన్నారు. తమ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌ను. బీఆర్ఎస్‌ను › 8వ పేజీలో